ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం ఏప్రిల్ 25, 2026

మన మెట్ట.. రక్షణ రంగానికి దిట్ట!

ఇప్పటికే 4 సంస్థల ఆసక్తి.. మరో ఏడింటితో చర్చలు

ఈనాడు, నెల్లూరు: జిల్లాలోని మెట్ట ప్రాంతం రక్షణ రంగ తయారీకి చిరుమానాగా మారనుంది. అత్యాధునిక క్షిపణుల తయారీలో కీలకమైన అనుబంధ పరిశ్రమల స్థాపనకు ఒకే క్లస్టర్ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా ఒక క్షిపణిని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలంటే.. సుమారు 11 రకాల పరిశ్రమలు అవసరం. ఆ మేరకు దుత్తలూరు, వింజమూరు మండలాల్లో అన్ని విభాగాల పరిశ్రమలు నెలకొల్పి.. ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో 'మిస్సైల్ హబ్'గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే జాతీయ రహదారి వెంబడి సుమారు 2,500 ఎకరాల భూమిని గుర్తించారు. ఇందులో ఎక్కువగా ప్రభుత్వ, డీకేటీ భూములు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత ప్రైవేటు భూములు సేకరించనున్నారు.

బ్రహ్మేశ్వరం దగ్గర ఇటీవల అధికారులతో కలిసి స్థలాలను పరిశీలిస్తున్న కంపెనీ ప్రతినిధులు

సమీకృత తయారీ కేంద్రం

ప్రస్తుతం క్షిపణుల తయారీకి అవసరమైన విడిభాగాలు, ఇంజిన్లు, నియంత్రణ వ్యవస్థలు వేర్వేరు ప్రాంతాల్లో తయారవుతున్నాయి. దీని వల్ల రవాణా ఖర్చు పెరగడంతో పాటు సమయం కూడా వృథా అవుతోంది. దీన్ని అధిగమించేందుకు క్షిపణి నిర్మాణానికి అవసరమైన పరికరాలన్నీ ఒకేచోట దొరికేలా పరిశ్రమలను ఒప్పిస్తున్నారు. ఇప్పటికే ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్‌తో పాటు మరో మూడు ప్రధాన సంస్థలు ఇక్కడ యూనిట్ల ఏర్పాటుకు పచ్చజెండా ఊపాయి. ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్‌కు 412 ఎకరాలు కేటాయించగా- రూ. 400 కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేయనుంది. అనా డ్రోన్ సంస్థకు 385 ఎకరాలు సమకూర్చగా.. రూ. 220 కోట్ల పెట్టుబడికి ఆసక్తి చూపుతోంది. వీటి ఏర్పాటుతో సుమారు 3,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అంచనా. వీటితో పాటు ఇప్పటికే క్షిపణి తయారీకి అవసరమైన మూడు పరిశ్రమలు ఏర్పాటుకు ఆసక్తి చూపగా.. మరో ఏడు రకాల కీలక అనుబంధ పరిశ్రమలను ఇక్కడకు తీసుకువచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందుకు అనుగుణంగా కలెక్టర్ హిమాన్షుశుక్లా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్లకు చేరువగా ఉండటం.. కనెక్టివిటీ మెరుగుపడటంతో పారిశ్రామికవేత్తలు దుత్తలూరు వైపు మొగ్గుచూపుతున్నారు. రానున్న ఆరు నెలల్లో మిగిలిన ఏడు సంస్థల ప్రతినిధులతో చర్చలు పూర్తి చేసి.. భూకేటాయింపులు, ఇతర అనుమతులపై స్పష్టత ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

● దీనిపై కలెక్టర్ హిమాన్షుశుక్లా మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన సంస్థలకు అనువైన భూములు కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నాం. ఇప్పటికే వచ్చిన వాటితో పాటు కొత్తవాటిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

19 కేంద్రాల్లో నేడు పోలీసెట్

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: జిల్లాలో శనివారం జరగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కన్వీనర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 19 కేంద్రాల్లో ఉదయం 11 నుంచి ఒంటి గంట వరకు జరుగుతాయన్నారు. అరగంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

గూడుపుఠాణి.. మరో కహానీ

ఆప్షన్-3 ఇళ్లను.. ఆప్షన్- 1, 2కు మార్పు
గుత్తేదారుల అక్రమాలను కప్పిపెట్టే పన్నాగం

నెల్లూరు రూరల్ కొండ్లపూడిలో అసంపూర్తిగా పేదల ఇళ్లు

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో దోచుకున్న గుత్తేదారులు, అధికారులు- ఇప్పుడు వాటిని కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తున్నారు. నాడు ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు ఆప్షన్-3 కింద గుత్తేదారులతో తామే నిర్మించి ఇస్తామని నమ్మించారు. అత్యధిక పార్టీ సానుభూతిపరులే ఆ బాధ్యతలు కట్టబెట్టారు. ప్రభుత్వం రూ. 1.80 లక్షలు చెల్లిస్తే.. లబ్ధిదారులు రూ. 35వేలు గుత్తేదారుల ఖాతాకు జమ చేయాలని సూచించారు. ఇలా జిల్లాలో ఆప్షన్-3 కింద 27,699 ఇళ్ల మ్యాపింగ్ చేయగా.. వాటిలో 23,387 నిర్మాణంలో ఉన్నట్లు చెబుతున్నారు. అదే సమయంలో ఆప్షన్-3లో పూర్తయిన వాటిని గుట్టుచప్పుడు కాకుండా తాజాగా ఆప్షన్-1, 2లోకి మార్చుతుండటం విస్తుగొలుపుతోంది.

ఇప్పటికే 4,312 మార్పు!

గృహ నిర్మాణశాఖలో కాంట్రాక్టర్ మోడ్(ఆప్షన్-3)లో నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు తెలియకుండా, వారి అనుమతి తీసుకోకుండా ఆప్షన్-1, 2 (లబ్ధిదారులే కట్టుకున్నట్లుగా) మార్చేస్తున్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధం. ఆప్షన్-3లో కట్టిన ఇళ్లను అధికారులు, విజిలెన్స్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు చాలాచోట్ల అసంపూర్తిగా ఉండటంతో పాటు నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు. ఇప్పుడు వాటిని లబ్ధిదారులే నిర్మించినట్లు రికార్డుల్లో చూపుతున్నారు. దాంతో కాంట్రాక్టర్ల నిర్మాణ లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని, చెల్లింపుల బాధ్యత నుంచి అధికారులు తప్పించుకునే అవకాశం ఉందన్న విమర్శలు నెలకొన్నాయి. భవిష్యత్తులో లోపాల బాధ్యత లబ్ధిదారులపై పడుతుంది. జిల్లాలో ఆప్షన్-3 కింద 6,639 పూర్తి చేయగా..వాటిలో ఇప్పటి వరకు 4,312 ఇళ్లను నిబంధనలు ఉల్లంఘించి.. ఆప్షన్ మార్చారు.

● దీనిపై గృహ నిర్మాణశాఖ ఇన్‌ఛార్జి పీడీ మోహన్‌రావు వివరణ కోరగా.. ప్రస్తుతం గుత్తేదారులు ఇళ్ల కట్టడం లేదన్నారు. ఎక్కడైనా లబ్ధిదారులు వారే నిర్మించుకుంటామని ముందుకొస్తే.. వాటిని మాత్రమే మార్చుతున్నామన్నారు. వారి ప్రక్రియతోనే చేస్తున్నామన్నారు.

గూడూరు బస్టాండు..

గుండెలు గుభేలు

గూడూరు బస్టాండ్‌లో పరిస్థితులు మారడంలేదు. ఇప్పటికే శిథిలమై.. పైకప్పు పెచ్చులు రాలి పడుతుండగా.. ప్రయాణికులు స్థిమితంగా నిల్చోలేని పరిస్థితి నెలకొంది. బస్సులు బస్టాండ్ మధ్యలో నిలుపుతున్నా.. వేసవి ఎండల నేపథ్యంలో ప్రయాణికులు ప్రమాదకర స్థాబు కిందనే నిల్చోవాల్సి వస్తోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సత్వరం దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

– ఈనాడు నెల్లూరు, న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

కమనీయం.. రామయ్య కల్యాణం

ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సంగం మండలం జంగాలకండ్రికలో సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణ క్రతువును వీక్షించారు. – న్యూస్‌టుడే, సంగం

మీ ఇల్లు భద్రం.. మీకెంతో ఉల్లాసం!

వేసవి సెలవుల నేపథ్యంలో ఎల్‌హెచ్‌ఎంఎస్‌కు ప్రాధాన్యం

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

'పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించారు. ఇన్నాళ్లు పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థులు.. వారికి అన్నీ సమకూర్చడంలో తలమునకలై తీరిక లేకుండా గడిపిన తల్లిదండ్రులు.. కాసింత విరామం కోరుకుంటున్నారు. ఆ క్రమంలో సొంతూర్లకు ప్రయాణమవుతుండగా- ఇంకొందరు విహార, సుదూర యాత్రలకు ప్రణాళిక చేసుకుంటున్నారు. అదే సమయంలో రోజుల తరబడి ఇంటికి తాళమేస్తే ఏమిటన్న బెంగ వారిని వేధిస్తోంది. కారణం అసలే వేసవి.. ఆపై సెలవులు.. అంటే దొంగల సీజన్ అన్న ఆందోళనే.. మరి దీనికి పరిష్కారం లేదా? ప్రశాంతంగా ఓ పది రోజులు సరదాగా గడిపి వచ్చే అవకాశం లేదా అంటారా! ఓ చక్కటి పరిష్కారం ఉంది. కానీ, చాలా మంది అవగాహన లేక.. అపోహలతో సక్రమంగా సద్వినియోగం చేసుకోవడం లేదు. ఇంతకూ అదేమిటనేనా? లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్)..

ఏమిటీ ఎల్‌హెచ్‌ఎంఎస్?

తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు జరగకుండా పహరా కాసేదే ఎల్‌హెచ్‌ఎంఎస్. స్వయంగా పోలీసులే ఇళ్లకు చేరుకుని వైర్‌లెస్‌తో కూడిన మోషన్ కెమెరాను ఓ మూలన బిగిస్తారు. పూర్తి ఇల్లు అందులో కనిపించేలా అమరుస్తారు. కెమెరా పరిసర ప్రాంతాల్లో కదలికలు, థర్మల్ రేడియేషన్ కలిగిన వస్తువులు వెళ్లినా.. అటు ఇటు కదిలినా వెంటనే అలారమ్ మోగుతుంది. అప్పుడు యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న యూజర్‌తో పాటు పోలీసు కంట్రోల్ రూమ్‌కు హెచ్చరికలు వెళతాయి. అక్కడి నుంచి లొకేషన్‌ను బట్టి సంబంధిత స్టేషన్‌కు సమాచారం అందుతుంది. అప్రమత్తమైన పోలీసులు సులువుగా దొంగలను పట్టుకుంటారు.

నగరాన్నే తీసుకుంటే...

నెల్లూరు నగరంలో పది లక్షల మంది జనాభా ఉండగా- 1.8 లక్షల గృహాలు ఉన్నాయి. ఒక్కో స్టేషన్ పరిధిలో 50 ఇళ్లకు తాళాలు వేస్తున్నారనేది పోలీసుల అంచనా. ఆ ప్రకారం ఆరు స్టేషన్ల పరిధిలో నిత్యం 400 - 450 ఇళ్లకు తాళాలు పడుతుండగా- ఎల్‌హెచ్ఎంఎస్‌ను ఉపయోగించుకుంటున్నది పదుల సంఖ్యలోనే. ఇప్పటి వరకు 7,560 మంది నమోదు చేసుకోగా- ఉపయోగించుకున్నది రెండు వేల మందే. అదీ పాతవారే మళ్లీ వినియోగించుకుంటున్నారు తప్ప.. కొత్తవారు ముందుకు రావడం లేదు. రెండు రోజుల కిందట ఎస్పీ ఇందుకు సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించినా.. క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కనిపించడం లేదు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ పరికరాలు మొత్తం : 56 | పనిచేస్తున్నవి : 56 | అమర్చినవి : 8 | అందుబాటులో ఉన్నవి : 48

EDUCATION - ETHICS - ENTERTAINMENT EVALUATION - EXPLORATION
150% ACADEMIC PROGRAMME
VOWEL LEARNING INITIATIONS
CBSE & STATE BOARD SCHOOLS AND COLLEGES
WE'RE HIRING TEACHERS
WALK IN INTERVIEW
PRE-PRIMARY Montessori Trained Teachers
PRIMARY TELUGU, HINDI, ENGLISH, MATHS, SCIENCE/EVS, SOCIAL
HIGH SCHOOL TELUGU, HINDI, ENGLISH, MATHS, PHYSICS, CHEMISTRY, BIOLOGY, SOCIAL, COMPUTERS
IIT TEACHERS MATHS, PHYSICS, CHEMISTRY
ADMINISTRATIVE WING HIGHSCHOOL INCHARGES, PRIMARY INCHARGES, AGMs COUNSELLORS, TUTORS, FLOOR INCHARGES, MENTORS/WARDENS., SCRUTINIZER, EDP OPERATORS, PETs
PRINCIPALS (For Day Scholors & Hostel Branches)
CALLIGRAPHY TEACHERS, ROBOTICS
QUALIFICATION
- Graduates with B.Ed or post graduates with B.Ed/M.Ed
- Good communication
REQUIRED DOCUMENTS
Original certificates, (one set of xerox copies)
Passport size photos(2),
Pay slip,
Aadhar card xerox
DATE(S) : APRIL 25, 26 & 27
TIMINGS : 09:00 AM TO 05:00 PM
VENUE : VOWEL ICO CAMPUS
Sri Nagar Colony, Mini Bypass Road, Nellore
CONTACT :
Executive Director: 90300 16129
DGM (Academics): 87126 11362
DGM (Academics): 90300 16135

ప్రభుత్వ భూమిలో.. చీకటి దందా!

రాత్రివేళ భారీ యంత్రంతో గ్రావెల్ తవ్వకాలు

చెర్లోపంగల్లు(సంగం), న్యూస్‌టుడే: చెర్లోపంగల్లు వద్దనున్న ప్రభుత్వ భూముల్లో గ్రావెల్ దందా జోరుగా సాగుతోంది. అక్రమార్కులు రాత్రిళ్ల భారీ యంత్రాలతో తవ్వి.. నెల్లూరు నగరంలోని లేఅవుట్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ ఇంత జరుగుతున్నా.. యంత్రాంగం చోద్యం చూస్తుండటం గమనార్హం.

ఊరికి దూరంగా...

చెర్లోపంగల్లుకు దూరంగా.. మర్రిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు ఎదురుగా.. బలహీనవర్గాలకు మూడు దశాబ్దాల కిందట ప్రభుత్వం భూములు కేటాయించింది. సాగునీటి లభ్యత లేని కారణంగా వాటిని సాగు చేయడం లేదు. కానీ, ఈ భూముల్లో మేలు రకం గ్రావెల్ లభిస్తోంది. దాంతో గిరాకీ నేపథ్యంలో తవ్వకాలకు తెగబడ్డారు. లబ్ధిదారులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండటం కూడా అక్రమార్కులకు కలిసివస్తోంది.

యంత్రాల సాయంతో..

రోజూ రాత్రిళ్ల ఇక్కడ యంత్రాలు, భారీ ట్రక్కులను మోహరిస్తున్నారు. విచ్చలవిడిగా తవ్వి.. స్థిరాస్తి లేఅవుట్లకు తరలిస్తున్నారు. రాత్రి పది నుంచి వేకువజాము న అయిదు గంటల వరకు ఈ దందా నిరాఘాటంగా జరుగుతోంది. ఒక్కో ట్రక్కు గ్రావెల్‌ను రూ. ఎనిమిదివేల చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. మరోవైపు తవ్వకాల కారణంగా తమకు నిద్ర కరవైందని సమీప గిరిజన కాలనీవాసులు వాపోతున్నారు. తమ నివాసాలు దుమ్ముతో నిండిపోతున్నాయని, తవ్వకాలు చేయొద్దని విన్నవించినా.. ఖాతరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మారనుంది రూపు.. ఆశావహుల్లో ఊపు

తుది దశకు డివిజన్ల పునర్విభజన
రేపటితో పూర్తికానున్న ప్రక్రియ

ఇదీ స్వరూపం
ప్రస్తుత డివిజన్లు: 54
కొత్తగా : 72

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ తుది దశకు చేరింది. 2011 జనాభా లెక్కలను అనుసరించి మార్పులు చేస్తుండగా.. అన్నింటా ఒకే విధంగా జనాభా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రణాళికా విభాగం నుంచి వివరాలు తీసుకుని.. హద్దులు నిర్ణయించే పనిలో నగరపాలక సంస్థ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ నెల 26న పునర్విభజన ప్రక్రియ పూర్తికానుండగా- ఆ తర్వాత వారం రోజుల పాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి మార్పులు, చేర్పులు చేయనున్నారు. ఆపై వాటిని ఖరారు చేసి.. రిజర్వేషన్లపై దృష్టిసారించనున్నారు.

పోటీదారులు ఎక్కువే..

నగరం, పట్టణాల్లో వార్డుల సంఖ్య గణనీయంగా పెరగనుండటంతో ఆశావహుల్లో ఆనందం నెలకొంది. గత ఎన్నికల్లో చాలా మంది టికెట్లు ఆశించి భంగపడ్డారు. అప్పట్లో వార్డుల సంఖ్య తక్కువగా ఉండటం, పోటీపడేవారు ఎక్కువ మంది ఉండటంతో చాలా మంది చివరి నిమిషంలో అవకాశాలు కోల్పోయారు. రానున్న ఎన్నికల నాటికి ఈ పరిస్థితి ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వార్డుల విభజన, పెంపు మరికొందరికి తలనొప్పిగా పరిణమించనుంది.

షెడ్యూల్ ఇదే...

- ఏప్రిల్ 2-26: డ్రాఫ్ట్ ప్రతిపాదిత డివిజన్ల పునర్విభజన తయారీ
- 27 – మే3: ప్రజల నుంచి సలహాలు, అభ్యంతరాల స్వీకరణ
- మే 4-13: అభ్యంతరాల పరిశీలన. . కలెక్టర్‌కు ప్రతిపాదనల సమర్పణ
- 14-18: కలెక్టర్ నుంచి సీడీఎంఏకు ప్రతిపాదనలు, వివరాల అందజేత
- 19-17: తుది విచారణతో డివిజన్ల పునర్విభజన ఖరారు
- 28-30లోపు: తుది నోటిఫికేషన్ విడుదల

రుసుం చెల్లించండి.. చూసి వెళ్లండి



బుచ్చిరెడ్డిపాళెం టోల్‌ప్లాజా వద్ద డివైడర్లుగా పెట్టిన సిమెంట్ దిమ్మెలు.. అవి దెబ్బతినగా మిగిలిన ముక్కలు చెల్లాచెదురుగా పడిపోయి వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి. వాటికి రేడియం స్టిక్కర్లు కూడా లేకపోవడం రాత్రిళ్లు అవస్థలను అధికం చేస్తున్నాయి. ఎన్హెచ్ఆర్ జిల్లా కీసర టోల్‌ప్లాజా వద్ద జరిగిన ప్రమాదం నుంచి కూడా గుణపాఠం నేర్వనట్లు ఉంది ఇక్కడ పరిస్థితి. నిర్వాహకులు చక్కదిద్దేలా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. – ఈనాడు, నెల్లూరు

తిరుపతి విద్యుత్తు బస్సులకు కొత్త సొబగులు

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: నెల్లూరు - తిరుపతి మధ్య తిరిగే విద్యుత్తు బస్సులకు అదనంగా కొత్త స్లీపర్లు ఏర్పాటుచేసినట్లు తిరుపతి, నెల్లూరు జిల్లాల ఆర్టీసీ డిపోల్యూ సీటీఎంలు విశ్వనాథ్, రమేష్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల కోరిక మేరకు ఈ ఏర్పాటు చేశామని చెప్పారు. తిరుపతి నుంచి బయలుదేరే రేవి రామానుజ కూడలి, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వద్ద, నెల్లూరు నుంచి వెళ్లే విక్రమ సింహపురి యూనివర్సిటీ వద్ద ఆగుతాయని చెప్పారు. ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్‌యాప్ ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకునే సమయంలో తమకు అనుకూలమైన పాయింట్లను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అయిదో విడత.. అవస్థలు తొలగేలా!

50 గ్రామాల్లో రీసర్వే

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: భూముల వాస్తవిక కొలతలను నిర్ధారించి.. వివాదాలకు స్వస్తి పలకాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అయిదో విడత రీసర్వేకు శ్రీకారం చుట్టింది. ఎక్కడా తప్పులు జరగకుండా.. పొలాల గట్లు, విస్తీర్ణం పక్కాగా ఉండేలా జాగ్రత్త పడటంతో పాటు యజమానులకు ముందుగానే సమాచారం ఇస్తున్నారు.

గత ఏడాది జనవరి నుంచి..

జిల్లాలో తొలి విడతగా గత ఏడాది జనవరిలో మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి.. రీసర్వే చేశారు. రెండో విడతగా ఏప్రిల్‌లో ప్రతి మండలం నుంచి ఒకటి, రెండు గ్రామాలు, మూడో విడతగా అక్టోబరు 2న గ్రామాల్లో ప్రక్రియ చేశారు. నాలుగో విడతను ఈ ఏడాది జనవరి 2వతేదీ ప్రారంభించగా.. ప్రస్తుతం వారం రోజులుగా అయిదో విడతగా.. జిల్లాలోని 50 గ్రామాల్లో రీసర్వే ప్రారంభించారు. ముందుగా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

సర్వే చేస్తున్న అధికారులు

జిల్లాలో (విస్తీర్ణం ఎకరాల్లో)

మొత్తం గ్రామాలు:	50
సర్వే భూములు:	2,25,849.90
ప్రభుత్వానివి:	89,264.24
పట్టావి:	1,36,585.66

సంయుక్త ఎల్‌పీఎంలతో ఇబ్బందులు

గత ప్రభుత్వంలో భూముల రీసర్వే జరిగిన గ్రామాల్లో నలుగురైదుగురు రైతులకు కలిపి సంయుక్త ఎల్‌పీఎం నంబరు ఇచ్చారు. ఆపై ఆన్‌లైన్‌లో భూముల విస్తీర్ణంలో తేడాలు, వాస్తవ విస్తీర్ణం లేకపోవడం, హద్దుల్లో తేడాలు తదితర సమస్యలు ఉత్పన్నమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. భూ వివాదాలు, సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో రీసర్వే జరిగిన గ్రామాల్లో 2024 నవంబరులో గ్రామసభలు నిర్వహించి.. బాధిత రైతుల నుంచి అర్జీలు స్వీకరించినా.. ఇప్పటికీ సగానికిపైగానే అపరిష్కృతంగా ఉన్నాయి.

బ్లాకులుగా విభజించి..

రీసర్వే పకడ్బందీ నిర్వహణకు ప్రత్యేక బృందాలను నియమించారు. 200 నుంచి 250 ఎకరాలను ఒక బ్లాక్‌గా విభజించి.. ఒక్కో బృందానికి అప్పగించారు. ఇందులో ఇద్దరు సర్వేయర్లు, వీఆర్వో వీఆర్ఏ ఉంటారు. వీరికి సాంకేతిక సిబ్బంది సాయంగా ఉంటారు. పొలాల గట్లు, విస్తీర్ణాన్ని పక్కాగా కొలుస్తారు. గ్రామస్థులు, భూ యజమానుల సమక్షంలో రీసర్వే చేస్తారు. ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలోనే పరిశీలించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ అంశాలను జిల్లా భూసర్వే అధికారి నాగశేఖర్ నిర్ధారించారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **షేక్ మస్తాన్ వలి తండ్రి షేక్ బాషా, కోవూరు గ్రామం & మండలం,** SPSR **నెల్లూరు జిల్లా** అనువారు ఇచ్చిన అనుమతి మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **శ్రీమతి అనిమేటి లక్ష్మి, భర్త అనిమేటి వేణుగోపాల్, రైల్వే క్వార్టర్స్ నెం. 106రు, రైల్వే ఫీడర్స్ రోడ్డు, నెల్లూరు నగరం** అనువారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారు. సదరు **అనిమేటి లక్ష్మి** గారికి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి మరియు మరికొంత ఆస్తి ఆమె తండ్రిగారైన **వెలిబోయిన రామయ్య అలియాస్ పెదరామయ్య, తండ్రి పెంచలయ్య గారు** రిజిష్టర్డు సెటిల్‌మెంట్ పత్రం **తేది: 31-07-2019 డాక్యుమెంటు నెం. 2386/2019** మరియు దీనికి సరియగు రిజిష్టర్డు సవరణ పత్రం **తేది: 24-10-2019 డాక్యుమెంటు నెం. 2595/2019 ద్వారా** చెందజేసినారని, సదరు **వెలిబోయిన పెదరామయ్య గారు** క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మరియు మరికొంత ఆస్తిని **వెలిబోయిన గోపాలయ్య తండ్రి: పెంచలయ్య గారి** వద్దనుండి రిజిష్టర్డు విక్రయపత్రం **తేది: 06-07-2004 డాక్యుమెంటు నెం. 9740/2004** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు ఒరిజినల్ రిజిష్టర్డు విక్రయపత్రం **తేది: 06-07-2004 డాక్యుమెంటు నెం. 9740/2004** వారి వద్ద కనిపించుట లేదని చెప్పుచున్నారు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి పరాధీనములు, ఆడుమానములు, జప్తులు, లీజులు, క్రయిమ్‌లు, అగ్రిమెంట్లు, కోర్టు వ్యవహారములు లేవని చెప్పుచున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఈ పత్రిక ప్రకటన వెలువడిన తేది నుండి 10 రోజుల లోపల ఈ అడ్రసుపు లిఖిత పూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపగోవలసినది. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగింపవు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుజబుజనెల్లూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన, వెంకటాచలం మండలంలో చేరిన, **కంబేపల్లి గ్రామ పంచాయతీలో చేరిన, కంబేపల్లి గ్రామంలోని నెం. 191రు** భాగా దాఖలా సర్వే నెం. 191-1ఎ రు పూర్తి విస్తీర్ణం యు 2-84 సెంట్లలో యు 1-00ట్లులో యు 0.27 సెంట్లు భూమికి హద్దులు. **తూర్పు:** అనిమేటి లక్ష్మి తాలూకు LPM నెం.1558 భూమి, **దక్షిణం:** పులి సుబ్బరామయ్య తాలూకు LPM నెం.733 భూమి, **పడమర:** డా. మన్నే రాజేష్ కుమార్ తాలూకు LPM నెం.603 భూమి, **ఉత్తరం:** LPM నెం.732 గొంగుమూడి రోడ్డు పై హద్దులలోని యు 0-27 సెంట్లు భూమిన్ని

పెనుబాక గంగాధర రెడ్డి, B.Com., B.L.,
అడ్వకేట్, రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు-3, సెల్: 98493 49333

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
పద్మవీ విరమణ శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

అశ్రునివాళి
మంచితనానికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మా తండ్రిగారైన
శ్రీ పల్లాల కృష్ణయ్య గారు
తేది : 24-04-2026 శుక్రవారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీ పల్లాల కృష్ణయ్య గారు
జననం : 01-07-1944
మరణం : 24-04-2026
భార్యలు : పల్లాల సుబ్బలక్ష్మమ్మ పల్లాల లక్ష్మమ్మ
అన్న కుమారుడు పల్లాల మల్లికార్జునరావు స్కూల్ అసిస్టెంట్
కుమారులు - కోడళ్లు
పల్లాల చెంచుహరికృష్ణ - పద్మావతి, చీఫ్ మేనేజర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా
హెచ్.ఓ.డి. గవర్నమెంటు పాలిటెక్నిక్, గూడూరు
డా.పల్లాల చెంచుగోపికృష్ణ - డా. వైదేహి
Pediatrician - Opthamalogist
కుమార్తెలు - అల్లుళ్లు
పినాకిని - మధుసూధన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ - L.M., APSPDCL
డా. స్వర్ణముఖి - డా. పించలయ్య
Gynecologist - Anesthesia
అంత్యక్రియలు : తేది 25-04-2026 శనివారం మా స్వగృహము అనగా 26-5-471, సచివాలయం వీధి, వెంకటరెడ్డినగర్, వేదాయపాళెం, నెల్లూరు నుండి బయలుదేరును. సెల్ : 77024 73555

(c) eenadu

నేడు, రేపు డిప్యూటీ స్పీకర్ జిల్లా పర్యటన

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణరాజు ఈనెల 25, 26 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం సాయంత్రం 6.45 గంటలకు సౌత్‌రాజుపాలెంలోని ఆనం వెంకట రమణారెడ్డి నివాసానికి చేరుకుంటారు. రాత్రి 8.30 గంటలకు డీఆర్ ఉత్తమ హోటల్‌కు వచ్చి బస చేస్తారు. 26వ తేదీ ఉదయం 8.30 గంటలకు తిరుపతి వెళతారు. ఈనెల 28, 29 తేదీల్లో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ పర్యటించనున్నారు. 28న ఉదయం 11.30 గంటలకు వరికుంటపాడు మండలం కనియంపాడుకు చేరుకుంటారు. మనసు ఫౌండేషన్‌ను సందర్శించి సాహిత్య డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తారు. రాత్రి అక్కడే బస చేసి 29వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు వెళతారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, అరమ్ క్యూ పార్క్ జెన్.4/1,టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710. ఆఫీస్ అడ్రస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం: 26-2-7, 2వ అంతస్తు, పద్మావతి ప్లాజా, సిండికేట్ బ్యాంక్ పక్కన, ఎ.కె. నగర్, నెల్లూరు (జిల్లా)-524004.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. **శ్రీ షేక్ రహ్మతుల్లా,** తండ్రి: మస్తాన్ సాహెబ్; డి.నెం: 20-4-598, హదా మసీదు వీధి, కోట మిట్ట, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు (జిల్లా)-524001. (ఋణగ్రహీత) **2. శ్రీమతి షేక్ రజియా,** భర్త: రహ్మతుల్లా, డి.నెం: 20-4-598, హదా మసీదు వీధి, కోట మిట్ట, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు (జిల్లా)-524001. (హామీదారు). **3. శ్రీ షేక్ ఖాజా మస్తాన్,** కేరాఫ్ ఇమామ్ సాహెబ్, డి.నెం: 20-4-16, మెక్లెన్స్ రోడ్డు, కోటమిట్ట, సమదారి మసీదు, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు (జిల్లా)-524001. (హామీదారు).

సర్/మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **షేక్ రజియా** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: రుణ ఒప్పందం నెంబరు: NELL3TF2204110004

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గౌరవనియ ఎన్.సి.ఎల్.టి చెన్నై 09.11.2022 నాటి సి.పి.నెం. 69-76 ఆఫ్ 2002 యొక్క ఉత్తర్వుల ప్రకారం "మెసర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్", "మెసర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్" తో విలీనం చేయబడింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా మెసర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పు చెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు ఆఫీస్ అడ్రస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం: 26-2-7, 2వ అంతస్తు, పద్మావతి ప్లాజా, సిండికేట్ బ్యాంక్ పక్కన, ఎ.కె. నగర్, నెల్లూరు (జిల్లా)-524004.

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.08.02.2024**న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది. **08.02.2024** నాటికి బకాయి **రూ. 61,71,860/-** (అక్షరాలా అరవై ఒక్క లక్షల డెబ్బై ఒక్క వేల ఎనిమిది వందల అరవై రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ/ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది. 22.10.2025**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు మా కార్యనిర్వాహక అధికారి సహాయంతో చట్టంలోని సెక్షన్ 14 కింద **తేది. 28.03.2026**న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

షెడ్యూల్ ఆస్తుల వివరాలు

స్థిరాస్తి వివరాలు షేక్ రజియా పైడ్ దాక్యుమెంట్ నెం. 4981/2022, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం. ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరు సిటీ మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-1, ప్రస్తుత వార్డు నెం.20, మెక్లెన్స్ రోడ్డు ఏరియా, సర్వే నెం.340 లోని ఎకరా 0.85 సెంట్లు మరియు అందులో ఎకరా 0.30 1/2 సెంట్ల స్థలమును లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలుగా మార్చబడినవి, అందులో ప్లాట్ నెం.7 విస్తీర్ణం 20 అంకణములు 7 చ.అడుగులు లేదా 160.77 చ.గజములు లేదా 134.4 చ.మీటర్ల స్థలం మరియు అందులో నిర్మించిన రూఫ్ బిల్డింగ్ నెం.20/1, అసెస్‌మెంట్ నెం.1031070908 కలిగి ఉన్న ఆస్తికి హద్దులు: **తూర్పు:** చాన్ బాషా గారి ఇల్లు, **పడమర:** ప్లాట్ నెం.8, **ఉత్తరం:** హుస్సేని గారి ప్లాట్ నెం.5 మరియు 6, **దక్షిణం:** రోడ్డు. ఈ హద్దుల మధ్య ఉన్న 20 అంకణములు 7 చ.అడుగులు లేదా 160.77 చ.గజములు లేదా 134.4 చ.మీటర్ల స్థలం మరియు అందులో నిర్మించిన రూఫ్ బిల్డింగ్‌తో పాటు అన్ని ఫిక్చర్స్, దానికి సంబంధించిన స్థలం, టాప్ మరియు మోటార్ కనెక్షన్‌తో కలిపి ఉన్న మొత్తం ఆస్తి.

తేది: 23.04.2026 **ప్రదేశం: నెల్లూరు** — **అధీకృత అధికారి** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



రెండేళ్లుగా నిరుపయోగంగా..!

కలువాయి మండల పరిధిలోని రాజుపాలెంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా మారింది. 300 కుటుంబాలకు పైగా ఉన్న గ్రామంలో పైపులైన్ వ్యవస్థ సరిగాలేక, ట్యాంకును శుభ్రం చేయక రెండేళ్లుగా నీటి సరఫరా ఆగిపోయింది. రూ. లక్షలు వెచ్చించి నిర్మించినా వినియోగంలో లేక మోటార్ల ద్వారా తాగునీరందిస్తున్నారు. జలజీవన్ మిషన్ పనుల్లోనైనా మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, కలువాయి

లోలెవల్ వంతెన.. గ్రామస్థులకు యాతన

రాపూరు మండల పరిధిలోని నవాబ్‌పేట గ్రామానికెళ్లే మధ్యలో ఉన్న లోలెవల్ వంతెన ప్రమాదకరంగా ఉంది. ఏటా వచ్చే వర్షాలకు రాపూరు పెద్ద చెరువు కలుజు నుంచి, రావిగుంటపల్లి, బొజ్జనపల్లి, రామిరెడ్డిపల్లి గ్రామాల్లోని నీరంతా ఇక్కడ చేరడంతో కొన్ని రోజుల పాటు రాకపోకలు స్తంభిస్తున్నాయి. ఎత్తయిన వంతెన నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, రాపూరు

టపాసుల దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: టపాసుల దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎస్పీ అజిత హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని పెన్నా నది పొర్లుకట్ట వద్ద ఉన్న టపాసుల విక్రయ దుకాణాలు, తయారీ కేంద్రాలను పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు పని చేస్తున్నాయా లేదా అని ఆరా తీశారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట ఆర్డీవో అనూష, తహసీల్దారు షఫీమాలిక్ ఉన్నారు.

25 నుంచి మలేరియా నివారణపై అవగాహన

జిల్లా వ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి ప్రపంచ మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శుక్రవారం మలేరియా నివారణకు సంబంధించిన బ్యానర్లు, గోడపత్రాలు, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత, మలేరియా అధికారి డాక్టర్ టి.అంశుధర్, ఇన్‌ఛార్జి ఏఎంవో జయరామ్, సబ్‌యూనిట్ల అధికారులు పాల్గొన్నారు.

నెల్లూరు (నేర విభాగం) : రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్లను కలెక్టరు, ఎస్పీ అజిత పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై ఆరా తీశారు. ఉల్లంఘనులపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించాలని సూచించారు.

వక్ఫ్ భూములు.. తొలగాలి ఆక్రమణలు

ఏఎస్‌పేట మండలంలోని హసనాపురం, శ్రీకొలను గ్రామాల సరిహద్దులో పీర్లమాన్యం వక్ఫ్‌బోర్డు భూములు 11.50 ఎకరాలు ఉండగా.. ఇటీవల అధికారులు సర్వే చేశారు. మూడు ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు గుర్తించారు. ఆ స్థలాల్లో దశాబ్దాల క్రితమే నిర్మాణాలు జరగగా.. మిగిలిన ఎనిమిది ఎకరాలను యంత్రాలతో జంగిల్ క్లియరెన్స్ చేయించారు. రైతులకు కౌలుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. భూములను ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేస్తామని వెల్లడించారు.

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: వక్ఫ్ భూములు.. అన్యాక్రాంతమయ్యాయి. ఏళ్లుగా పట్టించుకోకపోవడంతో విలువైన స్థలాల్లో శాశ్వత కట్టడాలు వెలిశాయి. ప్రస్తుతం వాటిని తొలగించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆక్రమణలకు గురయిన భూములను స్వాధీనం చేసుకుంటామని ఇటీవల రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రకటించారు.

ఇదీ పరిస్థితి

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వక్ఫ్ బోర్డుకు రికార్డు పరంగా సుమారు 2,600 ఎకరాల భూమి ఉంది. పునర్విభజన జరగడంతో జిల్లాలో 1300 మాత్రమే ఉంది. అందులోనూ సుమారు 700 ఎకరాలకుపైగా ఆక్రమణకు గురయింది. నెల్లూరు పట్టణంలోనే సుమారు 150 ఎకరాల్లో వివిధ రకాల శాశ్వత కట్టడాలు నిర్మితమయ్యాయి. వాటికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు పొంది ఉన్నారు. రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. దీంతో వాటిని తొలగించాలంటే సవాలుగా మారింది. ప్రస్తుతం పలుచోట్ల కోర్టు వివాదాలు ఉన్నాయి. ఏఎస్‌పేట దర్గా పరిధిలో ఏఎస్‌పేట, హసనాపురం, శ్రీకొలను, అక్బరాబాదు, వేల్పులగుంట తదితర గ్రామాల్లో 24 ఎకరాల వరకు భూములున్నాయి. వాటిలో రైతులు వివిధ రకాల పండ్ల తోటలు, వరి, పొగాకు వంటి పంటలు సాగు చేసుకుంటున్నారు. హసనాపురం ప్రాంతంలో పక్కా గృహాలు నిర్మించుకున్నారు. ఏళ్ల తరబడి ఆక్రమణల్లో ఉన్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది.

స్వాధీనం చేసుకుంటాం

ఖుధావన్, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్

జిల్లాలో 1300 ఎకరాల వరకు వక్ఫ్ బోర్డుకు చెందిన భూములున్నాయి. సర్వే చేస్తున్నాం. ఇప్పటికే ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చాం. తగిన ఆధారాలతో చట్టపరిధిలో వాటిని స్వాధీనం చేసుకుంటాం.

వివాదాస్పద స్థలంలో విక్రయాలపై కేసునమోదు

పొదలకూరు: కోర్టు వివాదంలో ఉన్న ప్రజావసరాల కోసం వదిలిన స్థలంలో విక్రయాలపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. పొదలకూరులోని సత్యనారాయణ ట్రేడర్స్ పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో ప్రజావసరాల కోసం 286 అంకణాల స్థలాన్ని వదిలారు. దీనిపై కన్నేసిన కొందరు స్థిరాస్తి వ్యాపారులు అక్రమంగా ప్లాట్లు వేసి విక్రయించేందుకు ప్రయత్నించగా పంచాయతీ అధికారులు అడ్డుకోవడంతో గూడూరు కోర్టులో కేసు కొనసాగుతోంది. గత నెలలో మళ్లీ కొందరు విక్రయించేందుకు ప్రయత్నించగా గుర్తించిన పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులైన సోమా హిమ, దయాకర్‌రెడ్డిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రూ.832 కోట్లతో ఆలయాల పునర్నిర్మాణం

సమీక్షలో పాల్గొన్న మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి

ముత్తుకూరు, : హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని... రాష్ట్రంలో 706 ఆలయాల పునర్నిర్మాణానికి రూ. 832 కోట్లతో పనులు చేపట్టామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కృష్ణపట్నంలోని ప్రాచీన శ్రీకామాక్షి సమేత సిద్ధేశ్వరాలయాన్ని శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, కేంద్ర పురావస్తు శాఖ అధికారులతో కలిసి ఆనం సందర్శించారు. ఆలయాన్ని పరిశీలించి.. పునర్నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రణాళికలపై అధికారులతో సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ... చోళులు నిర్మించిన సిద్ధేశ్వరాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని సంకల్పించామన్నారు. ప్రాచీనతకు భంగం కలగకుండా. శిల్పకళా నైపుణ్యం చెక్కుచెదరకుండా పునర్నిర్మాణం చేపట్టేందుకు కేంద్ర, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఆర్కియాలజీ అధికారులు, దేవాదాయ శాఖతో కలిసి అధ్యయనం కొనసాగుతోందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో దేవాదాయశాఖలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు చెప్పారు. సోమిరెడ్డి మాట్లాడుతూ... శతాబ్దాల పాటు సిద్ధేశ్వర ఆలయం దేదీప్యమానంగా విరాజిల్లేలా నిర్మిస్తున్నట్లు చెప్పారు. మంత్రి ఆనం నిబద్ధతతో ఆలయ పనులు వేగంగా సాగుతున్నాయని చెపాపరు. కేంద్ర పురావస్తుశాఖ చీఫ్ మునిరత్నం, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రక్త బంధువులు.. ప్రాణ రక్షకులు

న్యూస్‌టుడే, కోట, గూడూరు పట్టణం

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది. . సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.. మనమిచ్చే రక్తం మరొకరి ప్రాణాలు కాపాడుతుంది. ప్రమాదాల్లో చనిపోతున్న వారు కొంద రైతే, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరి రక్తం అందక మృతిచెందే వారు ఎక్కువ మంది ఉన్నారు. బాధితుల బాధలు, ఇబ్బందులు కళ్లారా చూసిన యువకులు, దాతలు పెద్దఎత్తున రక్తదానం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. యువత కేవలం చదువులకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. వారిలో కొందరు ఎక్కువ సార్లు రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్న వారిపై ప్రత్యేక కథనం.

78 పర్యాయాలు రక్తదానం..

కోట మండలం విద్యానగర్‌కు చెందిన **శివకుమార్** మండల పరిషత్తు కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు 20 ఏళ్ల వయసు నుంచి ఏడాదికి నాలుగు పర్యాయాలు రక్తదానం చేస్తున్నారు. అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహిస్తే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. ఇప్పటి వరకు 78 పర్యాయాలు చేశారు. అపోహలు వీడి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచిస్తున్నారు.

ఆపదలో ఉన్నారంటే ఎప్పుడైనా..

ఉత్తమనెల్లూరు పంచాయతీ పరిధిలోని తాటిగుంటచెరువుకు చెందిన **శ్రీనివాసులురెడ్డి** వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇప్పటి వరకు 72 పర్యాయాలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎక్కడైనా ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం అత్యవసరమైతే ఆసుపత్రికి వెళ్లి తన వంతు సహకారం అందిస్తున్నారు. గ్రామాల్లో యువతకు అవగాహన కల్పిస్తూ నేను సైతం అంటూ తోడ్పాటు అందిస్తున్నారు. ఆరోగ్యంగా ఉన్నంత కాలం రక్తదానం చేస్తానని చెబుతున్నారు.

మంచానికి పరిమితమైనా.. కనికరించరా..?

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

అతను దివ్యాంగుడు.. అన్ని అర్హతలున్నా .. అధిక పింఛనుకు అర్హుడైనా సిబ్బంది కేటగిరీ మార్చడం లేదు.. ఏళ్ల తరబడి మంచానికి పరిమితమైనా దయ చూపాల్సిన యంత్రాంగం పట్టించుకోవడం లేదు.. అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారా కనికరించడం లేదు.. దీంతో వారి తల్లిదండ్రుల నిస్సహాయ స్థితిలో సర్కారు సాయానికి వేచి చూస్తున్నారు. సమస్యలతో సతమతమవుతూ ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు.

● టీపీ గూడూరు మండలం నరుకూరు గ్రామానికి చెందిన దువ్వూరు కోటేశ్వరరావు, శ్రావణి కుమారుడు **మనోజ్ కుమార్‌**కు 21 ఏళ్లు. పుట్టినప్పటి నుంచి మానసిక శారీరక వైకల్యంతో బాధపడుతున్నారు. ధ్రువీకరణ పత్రంలో 96 శాతం శాశ్వత వైకల్యం ఉన్నట్లు వైద్యులు నమోదు చేశారు. యువకుడికి ప్రస్తుతం రూ.6 వేలు పింఛను వస్తోంది. కుటుంబపోషణ, అవసరమైన మందుల ఖర్చులకు తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రూ.15 వేల పింఛను మంజూరు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారే తప్ప పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి దయచూపాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

కావలి పురపాలక సంఘం ఇ - ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 542/2025/ఇ1 **తేది : 24-04-2026**

కావలి పురపాలక సంఘం - ఇంజినీరింగ్ విభాగము - జనరల్ నిధులు నుండి 65.00 లక్షలతో టెండరు నెం. 87A, 98, 100, 101, 103 మరియు 104లు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ స్వీకరించుటకు ప్రారంభ తేది మరియు సమయం 24-04-2026. రా.గం. 07.00 లకు. బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం 02-05-2026 సా.గం. 05.00ల వరకు. మిగతా వివరములు www.apeprocurement.gov.in నందు సంప్రదించవలెను. సంప్రదించవలసిన సెల్ నెం. 94946 98929

సం/- **కమీషనర్,** కావలి పురపాలక సంఘం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఏప్రిల్ 25, శనివారం) రేపు (ఏప్రిల్ 26, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

ఇండియన్ బ్యాంక్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

నెల్లూరు శాఖ గాంధీ విగ్రహం దగ్గర, ట్రంక్ రోడ్డు, నెల్లూరు.

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన (అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాసుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **ఇండియన్ బ్యాంక్, నెల్లూరు శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది. 15-03-2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **తేది.24.04.2026** నాటికి మొత్తం బకాయి **రూ.2,07,48,602/-** (రెండు కోట్ల ఏడు లక్షల నలభై ఎనిమిది వేల ఆరు వందల రెండు రూపాయలు మాత్రమే) మరియు **తేది:25.04.2026** వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా

ఋణగ్రహీత: 1) శ్రీ దండి సురేష్, తండ్రి: డి.వీర రాఘవయ్య, 11-1-90, శాంతి నగర్, 2వ వీధి (వెటర్నరీ హాస్పిటల్ రోడ్) కోవూరు-524 137, నెల్లూరు జిల్లా.
హామీదారు: 2)శ్రీ దండి శ్రీనివాసులు, తండ్రి:డి.వీర రాఘవయ్య, డి.నెం.11/1/265, రామమందిరం వీధి, కోవూరు-524137, నెల్లూరు జిల్లా

స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కోవూరు గ్రామం, ఆదిపిరెడ్డి లేఅవుట్, బై పాస్, సాయిబాబా గుడి ఎదురుగా, సర్వే నెం.1040/2బి & 1035/3 లోని నెల్లూరు DTCP LP No.65/2009 ద్వారా ఇంటి స్థలాలుగా మార్చబడిన భూమిలో, ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.1, 2 & 3 మొత్తం భూమి విస్తీర్ణం 128.24 అంకణాలు లేదా 1025.92 చదరపు గజాలు లేదా 857.909 చదరపు మీటర్లలో పాక్షికంగా పూర్తి అయిన బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ భవనం (స్టిల్ట్+జి+4) గా "డి.ఎస్ హోమ్స్" అనే పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ 25 ఫ్లాట్‌లతో కలదు. **హద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.4, **పడమర:** అతిపల్లి హైమావతమ్మ మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** రోడ్డు.

గమనిక: స్టిల్ట్+గ్రౌండ్+నాలుగు పై అంతస్తులతో పాక్షికంగా పూర్తి అయిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌గా విలువ కట్టబడిన ఆస్తి. ప్రతి అంతస్తులోనూ రెండు బెడ్ రూమ్ రెసిడెన్షియల్ ఫ్లాట్స్ 5 కలవు. భవనం పై నిర్మాణం పూర్తయింది మరియు వివిధ అంతస్తులలో అంతర్గత పనులు వివిధ దశలలో ఉన్నాయి. కొన్ని సాంకేతిక కారణాల వల్ల పై భవనానికి సంబంధించిన ప్లాన్ ఆమోదించబడలేదని గమనించబడింది. SARFAESI ప్రయోజనం నిమిత్తం ఆస్తి విలువ కట్టబడింది, భవనం ప్రస్తుత స్థితి ప్రకారం మొత్తం నిర్మాణ విలువ పరిగణించబడుతుంది.

రిజర్వు ధర : రూ.3,53,00,000/-, ధరావతు : రూ.35,30,000/-,బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-, ఆస్తి ఐడి నెం. IDIB6682727220

పై ఆస్తులపై ఋణభారాలు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 15-05-2026, ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ **https://baanknet.com** ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కొరకు ఫోన్ నెంబర్ :82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు **EMD** స్టేటస్ కొరకు **support.ebkray@psballiance.com** కు ఈ-మెయిల్ చేయగలరు.

ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు -82912 20220 ను సంప్రదించండి **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది. **ఆస్తి తనిఖీ కొరకు 99591 33534 ను సంప్రదించండి**

తేది : 24.04.2026, ప్రదేశం : నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు శాఖ

LIC HFL ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HOUSING FINANCE LTD with you, for your dream home

నెల్లూరు ఏరియా ఆఫీస్: డి.నెం.15-284, MSR ఎన్‌క్లేవ్, ఫస్ట్ ఫ్లోర్, బృందావనం, నెల్లూరు-524001. ఫోన్: 0861-2303753, 2349480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద **భౌతికంగా స్వాధీనము** చేసికొనియున్నారు.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
లోన్ నెం. 711100007264 శ్రీ నవులూరి వెంకట కార్తీక్ (ఋణగ్రహీత) నెల్లూరు ఏరియా ఆఫీస్ సంప్రదించవలసిన నెం: 9441272136 9704020357	దస్తావేజు నెం.12445/2021, తేది.29-10-2021 లోని ఆస్తి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు టౌన్, పదారుపల్లి ఏరియా, భక్తవత్సలా నగర్, మునిసిపల్ వార్డు నెం.26-1, సమీప డోర్ నెం.990, ఫ్లాట్ నెం.4 (డోర్ నెం.26-3-999/1), అసెస్‌మెంట్ నెం.1031075473, యస్.నెం.16/1, 16/2, 16/4 నందు 108 చ॥గ॥ లేదా సమానమైన 90.30 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఎసిసి రూఫింగ్ షీట్స్ రెసిడెన్షియల్ స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: **తూర్పు:** రమేష్‌కు చెందిన ప్లాట్; **దక్షిణం:** ఉదయగిరి హేమలత గారి ఈ ప్లాట్‌లోని మిగతా 14 అంకణముల స్థలము; **పడమర:** రోడ్డు; **ఉత్తరం:** రోడ్డు.	రూ. 34,00,000/- (బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-)	రూ. 3,40,000/-	Beneficiary Name: LIC HOUSING FINANCE LIMITED COLLECTION A/C VIJAYAWADA. Branch Name: HDFC BANK Account Number: LHFLVW711100007264 IFSC Code:- HDFC0000109 Property Id :- VW711100007264

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	11-05-2026 ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	13-05-2026 సా॥ 05.00 గం॥ల లోపు
ఇ-వేలం తేది మరియు సమయం	14-05-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నాము.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s.4 Closure** వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ **https://bankauctions.in** నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు **M/s.4Closure,** సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి.జయప్రకాష్‌రెడ్డి, ఫోన్: **8142000064,** ఇ-మెయిల్ ఐడి: **prakash@Bankauctions.in & info@bankauctions.in** నందు సంప్రదించగలరు. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s.4Closure** వారి **https://bankauctions.in, https://online.lichousing.com/eauction/** వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) మరిన్ని వివరముల కోసం దయచేసి సంప్రదించండి: **9441272136, 9704020357.** వేలం యొక్క ఇతర అన్ని నియమ నిబంధనలు అధికారిక వెబ్‌సైట్: **https://online.lichousing.com/eauction/** లో అనుబంధం 2 గా పేర్కొనబడ్డాయి.

తేది: 24.04.2026, ప్రదేశము: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 14,478
(3శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,15,824
వెండి గ్రాము :	రూ. 256.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	113
లేయర్	108
బ్రాయిలర్స్	208
బ్రాయిలర్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	184

అకాడమీల్లో ప్రవేశాలకు ఎంపిక వాయిదా

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అకాడమీల్లో ప్రవేశాల కోసం చేపట్టిన ఎంపిక వాయిదా వేసినట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్‌కే జనీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాల్లో నూతనంగా అకాడమీలు ఏర్పాటుచేసి ప్రవేశాల కోసం తేదీలు ప్రకటించారు. అయితే, వాటిని వాయిదా వేశారు. తదుపరి తేదీలు త్వరలో ప్రకటిస్తామని డీఎస్‌డీవో పేర్కొన్నారు.

చిన్నాన్న మృతి.. మనస్తాపంతో ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: చిన్నాన్న మృతిని జీర్ణించుకోలేని ఓ వ్యక్తి మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకున్న ఘైనమిది. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు గ్రామీణ మండలం శివాజీనగర్‌లో శ్రీను (50), పోలమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శ్రీను ఆటో నడిపి జీవిస్తున్నారు. మద్యానికి బానిసయ్యారు. ఆయనకు తన చిన్నాన్న అంకయ్య అంటే చాలా ఇష్టం. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుంచి శ్రీను మానసికంగా కుంగిపోయారు. మద్యం తాగి చనిపోతానని కుటుంబ సభ్యులతో ప్రతి రోజు చెబుతుండే వారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి మద్యంలో పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి పడుకున్నారు. కొద్దిసేపటికి నోటి నుంచి నురుగు రావడాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి ఆరా తీయగా పురుగుల మందు తాగినట్లు చెప్పారు. దీంతో జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ మేరకు మృతుడి కుమారుడు జగదీష్ వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

EENADU eClassifieds

EDUCATION

DISTANCE EDUCATION

ఇంటర్ /డిగ్రీ/ బిటెక్ ఏదైనా ఫెయిల్ అయ్యారా! ఎలా కంప్లీట్ చేయాలో అర్థం కావడం లేదా మీ చదువు ఆగిపోకుండా కంప్లీట్ చేసుకోవడానికి. ✆9030030125

PEOPLE CARE

OLD AGE HOME

రత్న ఓల్డేజ్ హోమ్ నెల్లూరు, వృద్ధులను, బెడ్ పేషంట్‌లను, మానసిక వికలాంగులను, పక్షవాతం, యాక్సిడెంట్ అయిన వారిని మా ఆశ్రమం నందు చేర్చుకోబడును. (24/7 మెడికల్) సంప్ర॥ ✆ 98850 43314

REAL ESTATE

చెన్నై టు విజయవాడ హైవే ఫేసింగ్ లేఅవుట్‌లో ఈనాడు ఆఫీస్ పక్కన, కియా షోరూం ఎదురుగా (చెముడుగుంట, నెల్లూరు) ఓపెన్ ప్లాట్స్ మరియు ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకమునకు కలవు. 99594 77690 93463 63933

FLAT FOR SALE

Flat for sale Rohitha Paradise, B Block, Opp: KIMS Hospital, 1700 Sft, 1 Car Parking, 4.5 ankanas. Cont: 9440055664

HOUSE FOR SALE

నెల్లూరు VRC సెంటర్ టౌన్‌హాల్ ఎదురు రోడ్డుకి 2వ ఇల్లు, ఈస్ట్ 16 అం|| 5 స్టూడెంట్ రూమ్స్, 2 ఫ్యామిలీ పోర్షన్స్, 1 షాపు నెలకు 28 వేలు Rent వచ్చును. 88L సేల్.Cont: 9491450355

PLOT FOR SALE

దొడ్ల Diaryకి ముందు అగ్రహారం లేఅవుట్ నందు East Face 25 అంకణముల Plot అమ్మబడును. ✆ 93812 41348

AJ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ అంజనా గెలాక్సీ పార్క్ ల్యాండ్ & రెసిడెన్షియల్ గేటెడ్ ప్లాట్ అం.30,000. సిటీకి 13km.ఈ అవకాశం ఏప్రిల్ 30 వరకు.9030414961

TO LET

మంచి వాస్తుతో 3BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్ అద్దెకు. Govt. Officials Only, స్నేహనగర్, కొండాయపాలెం, Nlr. Cont: 9440361643

ఆనం వారి వీధిలో షాపులకు, దేవిరెడ్డి వారి వీధిలో మెడికల్ ఏజెన్సీలకు, రమేష్‌రెడ్డి నగర్‌లో 2 బెడ్‌రూమ్ అద్దెకు. ✆99898 78889, 99898 86644

AC నగర్, రత్నం స్కూల్ ఎదురుగా, గ్రౌండ్ ఫ్లోర్ 1400 Sft, 2 బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అన్ని వసతులతో అద్దెకు కలదు. ✆ 80995 22696

JOBS

Well Established food Industry in Narayanareddy-pet, Nellore requires the following.1.Lady Junior Officer-HR:Qly:MBA-HR. Exp:2to3 Years. 2.Junior Executive-Housekeeping. Qly:Degree/Post Graduate with an Exp:2to3 Years in a Factory. Please Whatsapp Your resume to 9866546060

Wanted We are Hiring Lady Counsellor, Computer Operator, Tele Callers, Receptionist. Cell : 93478 17058

WANTED MOTHERLAND Developers వారి ఆత్మకూరు వెంచర్ నందు వర్క్ చేయుటకు ఈ క్రింద తెలిపిన స్టాఫ్ కావలెను. Sales Managers - 3 (M/F) Front Office -1 (Only Female) Walk-in Interview on 25.4.2026 Saturday Interview Location: Motherland Developers, AARVEE House Upstairs, HDFC Home Loans Childrens Park Road, Nellore 79954 22202, 85007 77111

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను / పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20K. ✆ 9640258899,9640468899

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోటానికి స్త్రీ/పు ఆయా, నర్సులు, వంటవారు, RMP, డాక్టర్స్ కా. జీ: 15-40K. ఫ్రీ రూం+బో|| HYD. ✆ 7995362999

ఆయుర్వేదిక్ కాస్మోటిక్స్ & హెల్త్ సప్లిమెంట్స్ & అగ్రికల్చర్ ప్రొడక్ట్స్‌ను టీమ్ ద్వారా సేల్స్ చేయించుటలో నైపుణ్యం కలిగిన సేల్స్ మేనేజర్ కావలెను. ✆ 79890 48868

నెల్లూరులోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేయుటకు అనుభవం గల హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్‌లు కావలెను. వివరములకు 96766 05108,91363 45345.

★ **మల్టీనేషనల్ కంపెనీలో** గుడ్ ఆపర్చునిటి యువతీ, యువకులకు, గృహిణులకు, నిరుద్యోగులకు, రిటైర్డ్ పర్సన్స్‌కు సువర్ణావకాశం. పార్ట్ టైం/ఫుల్ టైం. ✆9347116279

FACULTY/ TEACHERS

Wanted Experienced Kindergarten & Primary Female Teachers. Sal:12K-20K, English Proficiency required. Ph: 9959914561

SECURITY GUARDS

ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ తరపున నెల్లూరు టౌన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (12గం|| డ్యూటీ. Rs. 14,000/-) కావలెను. అర్హతలు: 10th ఆపైన, వయస్సు: 20-45 సం|| Contact: 93939 91989.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu